


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :152 | మంగళవారం సెప్టెంబర్ 22,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

## ఓటరు జాబితాలో పేరు అంశం..

### సోనియా గాంధీకి మళ్లీ చిక్కులు

- ఓటరు జాబితాలో పేరు అంశంలో సోనియాకు మళ్లీ చిక్కులు
- 1980లో ఓటర్‌గా నమోదు చేసుకున్నారని ఆరోపణ
- 1983లో భారత పౌరసత్వం పొందినట్లు పిటిషన్‌లో పేర్కొనడం
- ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పిటిషనర్ విజ్ఞప్తి



2లో

## సచివాలయం పనిచేయడానికే..

### సముద్రాన్ని చూస్తూ కూర్చోవడానికి కాదు!



2లో

## పశ్చిమాసియా ఉద్రిక్తం..

### ఇరాన్‌లో 'కోడ్ 100' అమల్లోకి..!



2లో

## సింగరేణి స్థలాల్లో స్థిర నివాసం ఉన్నవారికి పట్టాలు: శ్రీధర్‌బాబు



సింగరేణి స్థలాల్లో నివసించేవారికి పట్టాలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు గోదావరిఖని, మంచిర్యాల,

## ప్రజాపాలనలో లాభాల శిఖరానికి ఏపీఎచ్‌ఎంఈఎల్



2లో

- మూడేళ్లలో రూ.34.20 కోట్ల నికర లాభం
- 2025-26లోనే రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల లాభాలు
- మూసివేత అంచుల నుంచి జాతీయస్థాయి సంస్థగా ఎదిగే దిశగా అడుగులు
- సింగరేణి నిర్వహణ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కొత్త ఉత్సాహం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో విస్తరణ చర్యలు



## రూ.4.50 కోట్ల కరెన్సీ నోట్లతో గణేశుడికి అలంకరణ

నందిగామ గ్రామీణం: ఎన్టీఆర్ జిల్లా నందిగామ వాసవి మార్కెట్‌లో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన మండపంలో గణపతికి సోమవారం రూ.4.50 కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరణ చేశారు. గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త కరెన్సీ నోట్లతో అలంకరించారు. దీంతో గణేశుడిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు

# గుడ్‌న్యూస్..

### మంత్రి సీతక్క చొరవతో రూ.33 కోట్లు నిధులు విడుదల...



2లో

- 58 గ్రామపంచాయతీలకు రూ.33.62 కోట్లు
- మంత్రి సీతక్క చొరవతో నిధుల విడుదల
- ఎన్నికలు జరగని గ్రామాలకు రాష్ట్ర నిధులు
- పంచాయతీల ఖాతాల్లో నిధుల జమ
- అభివృద్ధి పనులకు నిధుల వినియోగం
- మౌలిక వసతులు, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం
- కేంద్ర నిధులు రాకపోయినా అభివృద్ధి కొనసాగింపు

## బీఆర్ఎస్ శ్రేణుల అణచివేతకు రేవంత్ సర్కార్ కుట్ర: కేటీఆర్



2లో

## జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం:

- జూరాల నీటి సమస్యకు బీఆర్ఎస్సే కారణమని జూపల్లి
- అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్న
- రిజర్వాయర్లు లేక నీటి నిల్వ సాధ్యం కాలేదని వ్యాఖ్య
- గూడెందొడ్డి రిజర్వాయర్‌కు రూ.15 టీఎంసీల సామర్థ్యం
- రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చామని వెల్లడి
- కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 43 శాతం వరకు పెరిగిందని వ్యాఖ్య
- నీటి కేటాయింపుల్లో రాజీపడబోమని స్పష్టం
- వచ్చే సీజన్‌లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు



2లో

## 'రౌడీయిజం చేసేవారి తోక కత్తిరిస్తాం'..

### టీచర్లపై దాడిని ఖండించిన చంద్రబాబు



- జూరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్
- బీఆర్ఎస్ నేతల అరెస్టులపై కేటీఆర్ విమర్శ
- రైతుల నిరసనలను ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపణ
- మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను నిర్బంధించారని వ్యాఖ్య
- వందలాది రైతులను పోలీసులు అడ్డుకున్నారని వెల్లడి
- పలుచోట్ల బీఆర్ఎస్ నేతలకు ముందస్తు అరెస్టులు

అమరావతి: విజయవాడలో స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైకాపా నేతల దాడిని ఏపీ సీఎం చంద్రబాబు ఖండించారు. ఫేక్ పార్టీ అందరినీ ఫేక్ అంటే సహించేది లేదన్నారు. "విజయవాడలో గురువులపై రౌడీలు దాడి చేస్తున్నారు. టీచర్లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. కఠిన చర్యలు తీసుకుంటాం. సాక్షి రిపోర్టర్.. టీచర్‌పై దాడి చేశారంటే వైకాపా ఎంత బరితెగించిందో అర్థం చేసుకోండి.

అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే సాక్ష్యాధారాలతో నోళ్లు మూయిస్తాం. చట్టబద్ధ ప్రక్రియపై కోర్టుకు వెళ్లొచ్చు.. కానీ దాడులేంటి? ఉపాధ్యాయులపై రౌడీలను ఎగదోయడమేంటి? గత పాలనలో పాలకులే రౌడీయిజం చేశారు.. దారుణాలకు పాల్పడ్డారు. కుప్పం వస్తే నన్ను కూడా ఇబ్బంది పెట్టారు. దౌర్జన్యాలకు దిగారు. రౌడీయిజం చేసేవారి తోక కత్తిరిస్తాం. రౌడీలు, విధ్వంసకారులను తరిమికొట్టే సత్తా కుప్పానికి ఉంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

## జగన్ క్రిమినల్ గ్యాంగులను

# వదిలే ప్రసక్తి లేదు



2లో

## ఏపీలో జూనియర్ డాక్టర్ల స్టైపెండ్ పెంపు

అమరావతి: జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. స్టైపెండ్ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు 10 శాతం, పీజీ వైద్య విద్యార్థులకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు 3.5 శాతం స్టైపెండ్ పెంచింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై రూ.34.08 కోట్ల అదనపు భారం పడనుంది.



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 22,2026

# వ్యవసాయ విద్యుత్ సరఫరాపై క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన నిర్వహించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్

**రైతులతో ముఖాముఖి సమావేశాలు -- వరి పొలాల సందర్శన -- విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల పరిస్థితిపై ఆరా**

**నల్గొండ జిల్లా కలెక్టర్‌తో విద్యుత్ సరఫరాపై సమీక్ష**



**హైదరాబాద్ సెప్టెంబర్ 21 జన తెలంగాణ**
వ్యవసాయ రంగానికి నాణ్యమైన, నిరంతర విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) ఛైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ నల్గొండ జిల్లాలో విస్తృత క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న సబ్‌స్టేషన్లు, వ్యవసాయ క్షేత్రాలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించారు.
మొదటగా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ సెక్షన్ పరిధిలో గల 33/11 కేవీ జైకేసారం సబ్‌స్టేషన్ ను సందర్శించిన సీఎండీ, వ్యవసాయ విద్యుత్ సరఫరా, ఫీడర్ల పనితీరు, లోడ్ పరిస్థితులు, నిర్వహణ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
తదుపరి నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని చిట్యాల మండలం ఆరెగూడెం సబ్‌స్టేషన్ ను సందర్శించిన సీఎండీ, సబ్‌స్టేషన్ పనితీరు, వ్యవసాయ విద్యుత్ సరఫరా, ఫీడర్ల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్‌స్టేషన్ సమీపంలోని వరి పొలాలను సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడారు. విద్యుత్ సరఫరా సమయాలు, వోల్టేజ్ పరిస్థితులు, మోటార్ల పనితీరు, సాగునీటి లభ్యత వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.
తదుపరి నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిప్పర్తి మండలం కేశరాజుపల్లి గ్రామంలో వరి పొలాలను సందర్శించిన సీఎండీ, బోర్‌వెల్‌ల ద్వారా సాగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. పొలాల్లోనే రైతులతో ముఖాముఖి సమావేశమై పంటల సాగు పరిస్థితులు, నీటి లభ్యత, విద్యుత్ సరఫరాపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని తెలిపారు.
రైతులతో జరిగిన చర్చల్లో సీఎండీ పలు కీలక అంశాలపై వివరాలు సేకరించారు. ప్రస్తుతం భూగర్భ జలాల పరిస్థితి ఎలా ఉందని, బోర్‌వెల్‌ల ద్వారా తగినంత నీరు అందుతోందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ మోటార్లకు సరిపడా విద్యుత్ సరఫరా అందుతోందా, వోల్టేజ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా, పంటలకు అవసరమైన నీరు సమృద్ధిగా లభిస్తోందా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంట ఎప్పుడు కోత దశకు చేరుకుంటుందో, వ్యవసాయ కార్యకలాపాల్లో విద్యుత్ సంబంధిత సమస్యలు ఏమైనా ఎదురవుతున్నాయా అని రైతులను ప్రశ్నించారు.
అనంతరం .
తదుపరి మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలోని మాడుగులపల్లి మండలంలో గల 132 కేవీ సబ్‌స్టేషన్ ను సందర్శించి విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విలువైన సూచనలు చేశారు.
అనంతరం దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించిన సీఎండీ, విద్యుత్ ఉత్పత్తి, ఉత్పత్తి సామర్థ్యం, నిర్వహణ చర్యలు భవిష్యత్ అవసరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ సంస్థల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.
జిల్లా పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ బడుగు, ఐఏఎస్ గారితో సీఎండీ సమావేశమై జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితి, వ్యవసాయ అవసరాలు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రైతులకు అందిస్తున్న సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం మరియు విద్యుత్ శాఖ మధ్య సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని, రైతుల నుంచి వచ్చే ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సీఎండీ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సమయంలో నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.
ఈ పర్యటనలో రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, నల్గొండ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ. శ్రీనివాసులు, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మట్టి గణపతికి ఘన వీడ్కోలు.. పర్యావరణ పరిరక్షణకు జీహెచ్‌ఎంసీ పెద్దపీట!

- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫౌంటెన్‌లో నిమజ్జనం
- భక్తిశ్రద్ధలతో పూజలు. పర్యావరణహితంగా నిమజ్జన ఏర్పాట్లు
- మంగతాయారు పర్యవేక్షణలో వైభవంగా గణేశ నిమజ్జన మహోత్సవం



సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో గణేశ నిమజ్జన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ప్రకృతి సిద్ధమైన మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణపతిని ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## పర్యావరణహితంగా ప్రత్యేక ఏర్పాట్లు

గణేశ నిమజ్జనం సందర్భంగా జీహెచ్‌ఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫౌంటెన్‌లో గణనాథుడి నిమజ్జనాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. సాధారణంగా నిమజ్జనాల సందర్భంగా ఎదురయ్యే పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని కార్యాలయ ప్రాంగణంలోనే నిమజ్జనానికి అనువైన ఏర్పాట్లు చేయడం ఆకట్టుకుంది.
పూజా కార్యక్రమాల నుంచి నిమజ్జనం వరకు ప్రతి దశను జీహెచ్‌ఎంసీ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫౌంటెన్ వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో కార్యాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
మంగతాయారు పర్యవేక్షణలో కార్యక్రమం
మొత్తం కార్యక్రమం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ శ్రీమతి మంగతాయారు పర్యవేక్షణలో జరిగింది. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఆమె, కార్యక్రమం సజావుగా జరిగేలా సిబ్బందికి సూచనలు చేశారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది సమష్టి కృషితో గణేశ నిమజ్జన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించారు.
సంప్రదాయాలను గౌరవిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణపతిని ప్రతిష్ఠించడం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫౌంటెన్‌లో నిమజ్జనం చేయడం ద్వారా జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పర్యావరణహిత నిమజ్జనానికి ఒక సందేశాన్ని అందించింది.
రూ.25 వేల గణపతి లడ్డూను కైవసం చేసుకున్న బాలానంద్
గణేశ్ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గణపతి లడ్డూను టాక్స్ ఇన్‌స్పెక్టర్ బాలానంద్ రూ.25 వేలతో కైవసం చేసుకున్నారు. గణపతి లడ్డూను దక్కించుకోవడం కార్యక్రమంలో ఆసక్తికర అంశంగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది బాలానంద్‌కు అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ దాకు నాయక్, హెడ్ ఆఫీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాశ్, టాక్స్ ఇన్‌స్పెక్టర్ బాల నరేందర్, నర్సింగ్‌రావు, సుధాకర్, పోచాలు, కే. రాజు, బసవయ్య (ట్రాన్స్‌పోర్ట్ ప్రెసిడెంట్), వెంకటేష్, ప్రసాద్, ఎం.డి. ఉస్మాన్, అరుణ జ్యోతి, ప్రియ స్వప్న, సువర్ణ కైసర్ తదితరులు పాల్గొన్నారు.
జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ గణేశ నిమజ్జన మహోత్సవం భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చిన కార్యక్రమంగా నిలిచింది.

# లంబోదరుని ఆశీస్సులతో అందరి కోరికలు నెరవేరాలి: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





షాద్ నగర్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పట్టణంలోని అయ్యప్ప కాలనీ. ఈశ్వర్ కాలనీ.విజయ్ నగర్ కాలనీ. ముదిరాజ్ కాలనీ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో నిర్వహించిన పూజా.అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.
ప్రతి మండపంలో గణనాథునికి ప్రత్యేక అర్చనలు నిర్వహించిన ఎమ్మెల్సీ భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ...
లంబోదరుని ఆశీస్సులతో ప్రజలందరి కోరికలు నెరవేరాలి. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న. అన్ని అన్నారు ఈ వినాయక ఉత్సవాలు కేవలం భక్తికే కాదు.సమాజంలో ఐక్యతను. సోదరభావాన్ని పెంపొందించేందుకు వేదికగా నిలుస్తున్నాయి అని కొనియాడారు.
కౌన్సిలర్ బీఎస్ సుధీర్, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, ఈశ్వర్ రాజు, పాలమాకుల చెన్నయ్య, కంటెస్టెడ్ కౌన్సిలర్లు సలీం, రాజేందర్ సింగ్, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు చెట్ల సత్తయ్య, జుట్టు బాల్ రాజ్, గాండ్ల సుధాకర్, నందిగామ శ్రీను, పద్మ వెంకటేష్, చెట్ల నర్సిములు, బంకు శ్రీను, దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట ఎన్‌జీవోస్ కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలోని 14వ వార్డు ఎన్‌జీవోస్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల నడుమ శాస్త్రోక్తంగా జరిగిన కల్యాణ క్రతువులో కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం కల్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 14వ వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్ మాట్లాడుతూ.. గణనాథుడి సన్నిధిలో లోక కల్యాణార్థం సీతారాముల కల్యాణం జరిపించడం ఎంతో శు భపరిణామమని, ఆ సీతారాముల మరియు విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ఇంత ఘనంగా విజయవంతం చేసిన కాలనీవాసులకు, యువకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# శ్రీ వెంకటేశ్వర కాలనీలో కన్నుల పండుగ గా వినాయక నవరాత్రి ఉత్సవాలు..

**అంగరంగ వైభవంగా సామూహిక కంకుమార్చన..అన్న ప్రసాద వితరణ... భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు.**



**కరీంనగర్ సెప్టెంబర్ 21 జన తెలంగాణ**
కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ (అల్గునూరు) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ సముదాయ ప్రాంగణంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా , కన్నుల పండువగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద భక్తిశ్రద్ధలతో చేపట్టిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అలాగే
ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికిభక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తులందరూ భక్తిభావంతో స్వామివారి తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ సభ్యులు ప్రత్యేక చొరవ చూపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామిల ఆధ్వర్యంలో గణనాధునికి విశిష్ట ప్రత్యేక పూజలు , అర్చనలు నిర్వహిస్తున్నారు . వినాయక ఉత్సవాల్లో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగాపాలుపంచుకుంటూ గణనాధుని కృపకు పాత్రులవుతున్నారు.ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ పంచముఖ హనుమాన్ యూత్ నిర్వాహక కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ప్రశాంత్, సంతోష్ కుమార్, సాయికుమార్, అక్షయ్ కుమార్, కొత్తూరి శ్రీనివాస్, చిందం మనోహర్, పెండ్యాల నాగరాజు, పెండ్యాల సాయి , చిందం సాయి, తిరుపతి, ఐతం గణేష్ , ఐతం నందన్ , కృష్ణ , స్వానిక్ కుమార్ , ప్రీతం, వరాల సాయి వంశీ, రామ్ చరణ్ , సాయి హర్షిత్ , రేణి , మాధవ్, రేవంత్ , మనోహర్ , విద్యాధరన్ , వెంకటేష్, సాయి లికిత్ , రాజీవ్ పటేల్ లతో పాటు శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్ , ఐతం వెంకన్న, సల్ల మల్లేశం , రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం , సిద్దయ్య , నర్సింగం, ముత్యం రెడ్డి, నూనె మధుసూదన్ , చిందం మల్లయ్య , నారాయణ , బూట్ల కరుణాకర్ , రాజేందర్ , శంకర్ శర్మ , ఐతం మహేష్, చిందం సంపత్ , స్వామి , కొట్టాల శ్రీనివాస్ , మోగిలి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సహాయతపై ఎక్సైజ్ కమిషనర్ సమీక్ష..

**ఈ నెల 30 వరకు మాత్రమే ఎక్సైజ్ ఉద్యోగులకు ఆరోగ్య సహాయత చెల్లింపులు..**



**హైదరాబాద్ సెప్టెంబర్ 21 జన తెలంగాణ**
ఎక్సైజ్ ఉద్యోగులకు దీర్ఘకాలంగా ఆరోగ్య సహాయత సేవలు అందిస్తూ వస్తుందని, ప్రభుత్వం కొత్తగా తీసుక వచ్చిన న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమల్లోకి రావడం ఆరోగ్య సహాయతపై మరో మారు సమీక్షించాల్సి వచ్చిందని ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి హరికిరణ్ అన్నారు.ఎక్సైజ్ ఉద్యోగులకు ఈ నెల 30 వరకు ఆరోగ్య సహాయత వర్తిస్తుందని ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అన్నారు.అబ్కారీ భవన్‌లో ఆరోగ్య సహాయత కమిటీ సభ్యులతో కమిషన్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ట్రస్టు బోర్డు సభ్యులు లేవనెత్తిన సందేహాలకు కమిషనర్ అవసరమైన సూచనలు చేశారు. ప్రస్తుతం ఆరోగ్య సహాయత ట్రస్టు బోర్డులో కమిటీలో టీజీబీసీఎల్ నుంచి ఇద్దరు ఉద్యోగులను సభ్యులగా కొత్తగా చేర్చుకోవడానికి నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇకనుంచి టీజీబీసీఎల్ ఉద్యోగులకు ఆరోగ్య సహాయత కొనసాగుతుంది.ఆక్టోబర్ నుంచి ఎక్సైజ్ ఉద్యోగులకు న్యూ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ కొనసాగుతుంది. ఇప్పటికే 97% మంది ఎక్సైజ్ ఉద్యోగులకు న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్స్ కార్డులను పంపించేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనర్ కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషి, జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, డిప్యూటి కమిషనర్లు ఏ.శ్రీనివాసరెడ్డి, చెంద్రయ్య, టీజీబీసీఎల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస రావు, వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వ్యవసాయ విద్యుత్ సరఫరాపై క్షేత్రస్థాయిలో సమీక్ష




**హైదరాబాద్ సెప్టెంబర్ 21 జన తెలంగాణ**
టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ నేడు నల్గొండ జిల్లాలోని జైకేసారం (చౌటుప్పల్ సెక్షన్) మరియు ఆరెగూడెం (చియ్యల్ సెక్షన్) 33/11 కేవీ సబ్‌స్టేషన్లను సందర్శించారు.
వ్యవసాయ విద్యుత్ సరఫరా, ఫీడర్ల పనితీరు, నిర్వహణ చర్యలను పరిశీలించిన సీఎండీ, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆరెగూడెం సబ్‌స్టేషన్‌లో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు.
రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

